జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 24 మార్చి 2026 పేజీలు : 14






2 లో..

## భగత్ సింగ్ చిత్రపటానికి నివాళి

## గేదెలకు, ఆవులకు ఉచిత గాలి కుట్టు నివారణ టీకాలు



**చిట్యాల మార్చి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో పశు వులకు ఉచిత గాలి కొట్టు రోగ నివారణ టీకా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను గ్రామ సర్పంచ్ సాగర్ల బాను శ్రీ భిక్షం ప్రారంభించారు. ఉచిత గాలి కుట్టు రోగ నివారణ టీకా కార్యక్రమంలో 63 గేదలు 39 ఆవులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్ వార్డు సభ్యులు, వెటర్నరీ డాక్టర్ అమర్నాథ్, సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్షల కేంద్రాలలో వసతుల కల్పనలో

# ఎలాంటి లోపం ఉండకూడదు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మార్చి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పదవ తరగతి పరీక్షలు ముగిసేవరకు కేంద్రాలలో వసతుల కల్పనలో ఎలాంటి లోపం ఉండకూడదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఉన్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఎప్పటిలాగే...మిగతా 2లో



### అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు

# క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించేలా చూడాలి

## జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష

2



## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం గ్రీవెన్స్ డే

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ మార్చి 23 (ప్రజా జ్యోతి)**

జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ రోజు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది ప్రజలు తమ వ్యక్తిగత,ఆర్థిక,భూ సంబంధిత సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతి ఒక్కరి ఫిర్యాదును విని, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు భయపడకుండా పోలీస్ శాఖను సంప్రదించాలని తెలిపారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులను నమోదు చేసి, వాటి పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత మరియు వేగం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు.



2

## సాగర్ ప్రాజెక్టును సందర్శించిన కేఆర్ఎంబీ బృందం

# భగత్ సింగ్ చిత్రపటానికి నివాళి

**చిట్యాల మార్చి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

భారత దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారి ఉరి తాళ్ళను ముద్దాడిన నిజమైన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల లో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు భగత్ సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పని చేస్తూ, సమ సమాజ స్థాపనకు నిరంతరం యువత కృషి చేయడమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి అని తెలిపారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాదం, ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధం చర్యలను ఖండించటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, సిపిఎం, డివైయఫ్ఐ వివిధ ప్రజా సంఘాల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, పంది నరేష్, ఐతరాజు నర్సింహా,కోనేటి రాములు, ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, పాల లక్ష్మయ్య, జిట్ట స్వామి, బొడ్డు బాబురావు, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల కేంద్రాలలో వసతుల కల్పనలో ఎలాంటి లోపం ఉండకూడదు

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని, ప్రత్యేకించి తాగునీరు, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, టాయ్ లెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని



అధికారులకు చెప్పారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా కుండలలో తాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రత ఏర్పాటు చేయాలని తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, పూర్తి స్థాయిలో తనిఖీ తర్వాతే విద్యార్థులను పరీక్ష కేంద్రం లోకి పంపించాలన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల హాజరు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స లో భాగంగా ఏ ఎన్ ఎం తో మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించేలా చూడాలి

## జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష



నల్గొండ మార్చి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ



తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను సీరియస్ గా తీసుకోవాలి. ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దు. గతంలో ఆదేశించినట్లు ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభలో ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు, 6 గ్యారంటీలకు సంబంధించి గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్,జిల్లా వారిగా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను తక్షణమే తయారు చేసి సిపిఓ కు సమర్పించాలి. మండల ప్రత్యేక అధికారులు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను సందర్శించి ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చురుకుగా నిర్వహించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి. జనగణనకు సంబంధించి తక్షణమే ఎన్యుమరేషన్ బ్లాక్ లను నిర్ణయించడంతోపాటు, సూపర్వైజర్ల తుది జాబితాను రూపొందించాలి. అంతేకాక నియామకపు తరువులు జారీ చేయాలి. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దృష్ట్యా వివిధ పథకాల కింద నిధులు పొందిన అధికారులందరూ తక్షణమే యుటీలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించాలి. జంతు సంరక్షణ లో భాగంగా మిర్యాలగూడలో చేపట్టిన ఏబీసీ స్టెరిలైజేషన్ కేంద్రం పనులను వేగవంతం చేయాలి. మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ప్రతిరోజు పనులు జరిగేలా చూడాలి. దేవరకొండ ఆర్డిఓ దేవరకొండలో ఏబి సి కేంద్రం ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలాన్ని చూడాలి. అందరూ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి అన్ని మేజర్ గ్రామపంచాయతీలు, అన్ని మున్సిపాలిటీలలో ఏబీసీల ఏర్పాటుకు స్థలాన్ని చూడాలి. కుక్కల రిహబిలిటేషన్ గాను నల్గొండ మున్సిపల్ కమిషనర్ నల్గొండలో కుక్కల షెల్టర్ ను ఏర్పాటు చేయాలి. ప్రత్యేకించి ప్రభుత్వ సంస్థల ఆవరణలలో సంచరించే కుక్కలకు సెంటర్లకు తరలించే ఏర్పాటు చేయాలి. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఒక రోజు "దత్తత" కార్యక్రమాన్ని నిర్వహించి ఆవులు, కుక్కలను దత్తత ఇచ్చేలా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ చూడాలి. దీనికి మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ సహకార అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ, తదిత అంశాలపై సమీక్షించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 40 పిటిషన్లు, ఇతర శాఖలకు 43 పిటిషన్లు, మొత్తం 83 ఫిర్యాదులను ప్రజలు ప్రజావాణిలో సమర్పించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్ట్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# సాగర్ ప్రాజెక్టును సందర్శించిన కేఆర్ఎంబీ బృందం

**ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లు,స్పిల్‌వేలను క్షుణ్ణంగా తనిఖీ**

**నీటి నిల్వలపై అధికారులతో కేఆర్ఎంబీ సమీక్ష**

**వేసవి నీటి విడుదలపై ప్రణాళిక**

**నాగార్జునసాగర్,మార్చి 23 ప్రజా జ్యోతి**

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ శుభ రంగంషు బిస్వాస్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం సోమవారం నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించింది.ప్రాజెక్టు భద్రత, నిర్వహణ తీరును పరిశీలించేందుకు వచ్చిన ఈ బృందానికి ప్రాజెక్టు సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జున రావు ప్రాజెక్టు ఇతర అధికారులు ఘనస్వాగతం పలికారు.ఈ పర్యటనలో భాగంగా బృందం సభ్యులు ప్రాజెక్టులోని క్రస్ట్ గేట్లు స్పిల్‌వేలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.వీటితో పాటు నీటి మట్టాలను కొలిచే టెలిమెట్రీ యంత్రాలు, డ్యామ్ లోపలి గ్యాలరీలను పరిశీలించి సాంకేతిక అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రాజెక్ట్ ప్రధాన జల విద్యుత్ కేంద్రం సందర్శించి విద్యుత్ వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అలాగే,కుడి కాలువ వద్ద ఉన్న ప్రధాన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించి,విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంపై చర్చించారు.ప్రాజెక్టు సందర్శన అనంతరం కేఆర్ఎంబీ బృందం సభ్యులు సాగర్ ప్రాజెక్టు ఇరువైపులా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని వారు స్వయంగా ప్రారంభించారు,ప్రాజెక్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.అనంతరం డ్యామ్ భద్రత,ప్రస్తుత నీటి నిల్వలు,వేసవి కాలంలో నీటి విడుదల మరియు నిర్వహణ అంశాలపై నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులతో పాటు జెన్కో సీఈ మంగేష్ కుమార్ పలువురు ఇంజనీరింగ్ అధికారులు,జెన్కో ఎస్ పి ఎఫ్ ఆర్ఐ ప్రతాప్ నాయుడు,ఏ ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి సంసద్ ఖేల్ మహోత్సవంలో మోత్కూర్ క్రీడాకారుల సత్తా -- వాలీబాల్‌లో ప్రథమ కబడ్డీలో ద్వితీయ బహుమతి



మోత్కూరు మార్చి 23 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఈ క్రీడా మహోత్సవంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, కోకో వంటి వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఘనంగా బహుమతులు ప్రదానం చేశారు. భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి వాలీబాల్‌లో ప్రథమ బహుమతి, కబడ్డీలో ద్వితీయ బహుమతి . వారికి రూ.75,000 నగదు ప్రోత్సాహకంగా అందజేయడం జరిగింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, రాధారపు మల్లేష్ తదితరులు క్రీడాకారులను అభినందిస్తూ ప్రత్యేక హార్దిక శు భాకాంక్షలు తెలిపారు.

# అల్లందేవి చెరువు గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు నిషేధం

సంస్థాన్ నారాయణపురం,

మార్చి 23, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవి చెరువు గ్రామంలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించారు. సోమవారం గ్రామపంచాయతీ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. గ్రామంలో ఎవరు ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదని, షాపుల యజమానులు ప్లాస్టిక్ కవర్లలో ఎలాంటి వస్తువులను ఇవ్వరాదని తీర్మానించారు. కూరగాయల షాపుల యజమానులు సైతం ప్లాస్టిక్ కవర్లు వాడ రాదని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎవరైనా చనిపోతే మీ కుటుంబానికి నీళ్ల ట్యాంకర్ ను ఉచితంగా పంపించాలని తీర్మానించారు. ఈ రెండు తీర్మానాలు వెంటనే అమలులోకి వస్తాయని గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య



రాజు గౌడ్ తెలిపారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ప్రజలు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక రక్షణ కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు మార్చి 23 ప్రజా జ్యోతి

సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఉద్భవించిన గిగ్ ఎకానమీలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అసెంబ్లీ లో ప్రస్తావించారు. సోమవారం వారు మాట్లాడుతూ ఉబార్, ఓలా, స్విగ్గి, జోమోటో వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సేవలు అందిస్తున్న యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజల అవసరాలను తీర్చడంలో గిగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరికి సరైన ఉద్యోగ భద్రత లేదు.ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకునే నాథుడు లేక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.?ఆరోగ్య భీమా, పెన్షన్ మరియు ప్రమాద భీమా వంటి కనీస సామాజిక భద్రతా సౌకర్యాలు వీరికి అందడం లేదు. గిగ్ వర్కర్లను కేవలం'భాగస్వాములు'పార్ట్నర్స్ గానే చూడకుండా, వారిని కార్మికులుగా గుర్తించి ప్రత్యేక విధానాలను రూపొందించాలి. వారికి వర్తించేలా ప్రమాద భీమా మరియు ఆరోగ్య భీమా పథకాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి.సమాజంలో అంతర్భాగంగా ఉన్న ఈ అసంఘటిత రంగ కార్మికుల కష్టాన్ని గుర్తించి, ప్రభుత్వం వారి ఉజ్వల భవిష్యత్తు కోసం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను.



# శారాజిపేటలో ఘనంగా 'ప్రజా పాలన

ప్రగతి ప్రణాళిక' వైద్య శిబిరం

ఆలేరు మార్చి 23 ప్రజా జ్యోతి

శారాజిపేట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కంతి మధు హాజరై రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇలాంటి మెరుగైన వైద్య సదుపాయాలను గ్రామానికి చేరవేయడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిబిరం ప్రత్యేకతలు స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్లు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించారు.వైద్య పరీక్షలు బీపీ (ద్రీ), షుగర్ వంటి సాధారణ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి ఉచితంగా వైద్య సలహాలు, మందులు పంపిణీ చేశారు.ప్రజా స్పందన శారాజిపేట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు.



మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హైమావతి , ఉప సర్పంచ్ దూడల శ్రీధర్ వార్డు సభ్యులు పెండ్యాల నాగరాజు , దూడల సుమలత సంతోష్ ,పుటల సునిత ,కంతి బాలరాజు డాక్టర్ విజయ్ జనరల్ మెడిసిన్ డాక్టర్ రాశ స్త్రీల వ్యాధి నిపుణులుడాక్టర్ కవిత శిశు వైద్య నిపుణులు,డాక్టర్ ఆత్రమ్ కీళ్ల వ్యాధుల నిపుణులుడాక్టర్ శ్రీలక్ష్మి దంత వైద్య నిపుణులు డాక్టర్ అశ్విత కంటి వ్యాధి నిపుణులువైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభం

గ్రామ సర్పంచ్ మమత సంతోష్




ఆలేరు మార్చి 23 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మమత సంతోష్ , మండల పశువైద్యాధికారి చైతన్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకి ఉచిత గర్భకోశ మరియు గాలికుంటు టీకాలు వివిధ రకాల చికిత్సలు 70 పశు వులకు అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు రాజశేఖర్, డాక్టర్ నవీన్ గోపాలమిత్ర సూపర్వైజర్ భాను, బి ఎల్ ఓ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నరేష్, వాడు సభ్యులు ప్రదీప్ ,దేవేంద్ర ,సుష్మిత, గోపాల మిత్రులు కృష్ణ ,సుధాకర్ ,శ్రీకాంత్ ,కుమారస్వామి, వరలక్ష్మి, రైతులు బీరయ్య, రాజయ్య పాల్గొన్నారు.



# ఆది జాంబవ మట పునప్రతిష్ట ఆలయ అభివృద్ధికి 25000 విరాళం

ఆలేరు మార్చి 23 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం, కొలనుపాక గ్రామంలో ఆది జాంబవ మట పున ప్రతిష్ట లింగప్రతిష్ట మరియు నవగ్రహ ప్రతిష్ట ఆలయ అభివృద్ధి కి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర



నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి 25వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, మల్లేశం ,రమేష్ ,అంజయ్య ,మల్లేశం, భానుచందర్ ,ఐలయ్య ,నరేందర్ ,శంకర్ ,భాస్కర్ ,రవి ,రాములు ,ఐలయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు అమలు చేయమంటే అరెస్టు చేస్తారా..

## కాం(గ్రెస్ ప్రభుత్వం పై బిజెపి నాయకుల విమర్శలు

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 23, (ప్రజాజ్యోతి) : ప్రజలకు హామీ ఇచ్చిన ఆరోగ్యలను అమలు చేయమంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు చేత అరెస్టులు చేయిస్తుందని బిజెపి నాయకులు విమర్శించారు. సోమవారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర శాఖ పిలుపునిచ్చింది. ఆ పిలుపు మేరకు హైదరాబాదుకు వెళ్తున్న బిజెపి నేతలను సంస్థాన్ నారాయణపురం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వీరాజు గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని విఫలమయ్యారన్నారు. ఆసరా పింఛన్లను నాలుగు వేలకు పెంచుతామని రైతు భరోసా 15000 చేస్తామని రుణమాఫీ పూర్తి చేస్తామని మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 పెన్షన్ ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. అలాగే నిరుద్యోగులకు నెలకు 400 మృతి ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారని విమర్శించారు.



హామీలను అమలు చేయమంటే అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన ఆర్గారంటీలను అమలు చేసే వరకు బిజెపి ప్రశ్నిస్తుందని వివరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చునబోయిన దేవేందర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జక్కర్తి బిక్షం, మండల ఉపాధ్యక్షుడు వెలిజాల శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ తదితరులు ఉన్నారు.

# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లవకారులు భగత్ సింగ్ రాజ్ గురు సుక్ దేవ్‌గడ్డం వెంకటేష్, కాసుల నరేష్

**ఆలేరు మార్చి 23 ప్రజా జ్యోతి**

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నాడు సామ్రాజ్యవాదం పెరుగుతున్న తరుణంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అతి చిన్న వయసులో ప్రాణాలు అర్పించిన గొప్ప విప్లవ వీరులని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. సోమవారం భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర హాస్టల్లో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు అనే అంశంపై సెమినార్ నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం అమెరికా ఇరాన్ ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధానికి కారణం అమెరికన్ సామ్రాజ్యవాదం అని నాడు స్వాతంత్ర ఉద్యమం నుండి సామ్రాజ్యవాదం మరింత పెరుగుతూ వచ్చిందని దానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమరవీరులు బలి అయ్యారని వారి ఆశయ సాధన కోసం విద్యార్థి యువత పోరాటాలు ఉధృతం చేయాలని ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్రంలో బిజెపి మహనీయుల జీవిత చరిత్రలను వక్రీకరించి తప్పుడు చరిత్రలను పాఠాలుగా చేర్చి విద్యార్థులకు నేర్పుతున్నారని లౌకిక దేశంగా ఉన్న భారతదేశాన్ని కులం పేరుతో మతం పేరుతో విడదీసి మనుషుల మధ్య చీలికలు తీసుకురావాలని కుట్ర జరుగుతుందని దీనిని విద్యార్థి లోకం



యువత ఎదిరించడానికి పోరాటాల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 - 27 వార్షిక బడ్జెట్ పూర్తిగా యువతకు విద్యార్థి లోకానికి ఆవిడ దూరంలో ఉందని రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నీరుగారిచే విధంగా బడ్జెట్ కేటాయించారని వారన్నారు వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు విప్లవ్ ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ సభ్యులు కంతి రాజకుమార్ ,కంతి విక్రమ్ సాయిని కళ్యాణ పాల్గొన్నారు.

# హాలో మాదిగ చలో హైదరాబాద్

**ఆలేరు మార్చి 23 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 30న హైదరాబాద్లోని ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించే నిరాహార దీక్షకు మాదిగలు భారీగా తరలి రావాలని మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్లరమేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు మాదిగ దండోరా కార్యక్రమంలో భాగంగా దళితుల హక్కుల సాధనకై ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది అని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు క్యాసగల్ల అనిల్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిష్కరణ కార్యక్రమానికి రమేష్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూఎస్సీ సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ లో మాట ఇచ్చిన ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం క్రింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమిని కేటాయించి దళిత కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. కార్పొరేట్



విద్యాసంస్థల్లో 25% ఉచిత విద్యను అందించి, ఎస్సీ కార్పొరేషన్ లో 15 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి సబ్సిడీ రుణాలను అందించాలని అన్నారు. దళితులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎనిమిది లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఇసుక,స్టీల్, సిమెంట్ ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దళితుల వద్ద నుండి లాక్కున్న అసైన్డభూములను తిరిగి వారికి ఇచ్చి పట్టాలను అందించాలని డిమాండ్ చేశారు. ఇట్టి డిమాండ్ల సాధనకై ఇందిరా పార్కులో జరిగే నిరాహార దీక్ష కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లాలోని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు క్యాసగల్లస్వామి, ఉపాధ్యక్షులు క్యాసగల్ల వంశి, ప్రధాన కార్యదర్శి, బక్క సాయితేజ, పోలేపల్లి శ్రీకాంత్, సాయికుమార్, భానుప్రసాద్, కంతి కిరణ్, వెంకటేష్, బొట్లసురేష్, బక్క పరుశురాం, సందీప్, ఉదయ్, రాజు, ఎర్రవెల్లి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలి కలెక్టర్ కు లబ్ధిదారుల వినతి

**మోత్కూరు మార్చి 23 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ లబ్ధిదారులు నేడు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నూతన కలెక్టర్ అనురాగ్ జయంతి మరియు డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన అడ్డగూడూరు, మోత్కూరు మండలాల దళిత బంధు రెండో విడత లబ్ధిదారులు తమ సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో భాగంగా 2023 అక్టోబర్ నెలలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన సుమారు 254 మంది లబ్ధిదారులకు రూ.3 లక్షల చొప్పున నిధులు జమ చేసినట్లు తెలిపారు. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఈ పథకం ఫ్రీజ్ కావడం వల్ల, ఇప్పటివరకు నిధుల విడుదల మరియు గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తికాలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా, అనేకమంది అధికారులను కలిసినా తమకు న్యాయం జరగలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో నూతన కలెక్టర్ మరియు డిప్యూటీ కలెక్టర్‌ను కలిసి తమ బాధలను విన్నవించుకున్నామని, వెంటనే దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేసి, ఫ్రీజింగ్ ఎత్తివేసి, గ్రౌండింగ్ పూర్తి చేసి పథకాన్ని అమలు చేయాలని అధికారులను కోరారు. దళితుల అభివృద్ధికి కీలకమైన ఈ పథకం త్వరగా అమలులోకి రావాలని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# హాలియా మున్సిపల్ కమిషనర్ గా రవీందర్ రెడ్డి

హాలియా,మార్చి23(ప్రజా జ్యోతి)
హాలియా మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా కె.రవీందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి సెలవులపై వెళ్లిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ఆదేశాల మేరకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రెడ్డి హాలియా కమిషనర్ గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పారిశుధ్యం తాగునీటి సరఫరా పౌర సేవల మెరుగుదల కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ కౌన్సిలర్లు నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపాలిటీ అభివృద్ధికి తమవంతుగా సహకరించాలని కోరారు.



# పార్లమెంటు ముట్టడికి ఇంటికో బిడ్డ కదలి రావాలి

## – పిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్య యాదవ్



**మిర్యాలగూడ, మార్చి 23,( ప్రజాజ్యోతి ):**

మార్చి 30, 31వ తేదీల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే పార్లమెంటు ముట్టడిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటికి ఒక బీసీ బిడ్డ కదిలి వచ్చి విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ కోరారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారు తప్ప బీసీలలో విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చేద్దామని చెప్పి ఆలోచించకపోవడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు ఆయా రాజకీయ పార్టీల స్వార్థం కొరకు అధికారం లోకి రాకముందు బీసీలను ఉత్తేజపరిచే ప్రకటనలు చేస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాలు చేస్తూ బీసీల పట్ల వివక్ష ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా రాష్ట్రంలోఅధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని ఏదైతే హామీ ఇచ్చినారో అట్టి రిజర్వేషన్లను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అయినటువంటి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో అమలు చేసి బీసీలకు న్యాయం చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు యాదవ్, రమేష్ గౌడ్, నాగయ్య కుమ్మరి, శ్రీను చేనేత, రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ పూసలి, శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా భారతదేశ పేద ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్



## –సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి, మార్చి 23 ( ప్రజా జ్యోతి ):నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా భారతదేశ పేద ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన వీరులు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలపై పడుతున్న బారాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు యువతీ యువకులు విద్యార్థులు భగత్ సింగ్ రాజు గురుసుకుదేవ్ గారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద ఎల్లయ్య, వెంకటయ్య, శ్రీను,మల్లమ్మ,చేపూరి యాదమ్మ,మంద శంకర్, లింగస్వామి, నాయకులు ఆమనగంటి ఐలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ గౌహర్ జబీన్ కు ఘనంగా సన్మానం..

**హాలియా,మార్చి23(ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన హాలియా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 8వ వార్డు కౌన్సిలర్ గా గౌహర్ జబీన్ మజహర్ పోటీ చేసి విజయం సాధించి కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టినారు. సోమవారం శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్ హాలియా పట్టణంలోని వారి నివసానికి విచ్చేసి రంజాన్ పర్వ దిన శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ



సందర్భంగా కౌన్సిలర్ కు వార్డు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. మౌలిక వసతుల మెరుగుదల పారిశుధ్యం తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ చారి పాల్గొన్నారు.

# ముప్పరాజు గాంధీ మృతి తీరని లోటు



## ఆదర్శప్రాయుడు ముప్పరాజు గాంధీ

**కోదాడ టౌన్, మార్చి23 (ప్రజా జ్యోతి):**

నందమూరి కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి, బాలకృష్ణ వీరాభిమాని అయిన ముప్పరాజు గాంధీ మరణం కోదాడలోని అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటని పలువురు ప్రముఖులు అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన గాంధీ సంతాప సభలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్ని పార్టీల నాయకులు, ప్రముఖులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబంపై ఆయనకు ఉన్న అపారమైన ప్రేమతో స్వచ్ఛందంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలోను క్రియాశీలకంగా ఉండి పార్టీ బలోపేతానికి ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ముత్తినేని సైదేశ్వరరావు,తొండపు జగన్మోహన్ రావు, తొండపు సతీష్, మందలపు శేషు, కుటుంబ సభ్యులు మాలిని లక్ష్మీప్రసన్న వెంకటరామయ్య, ఉప్పగండ్ల శ్రీనివాస్, వంశీ, లైటింగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తా

## రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య

కోదాడ టౌన్ ,మార్చి23 (ప్రజా జ్యోతి):

విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన రావెళ్ల సీతారామయ్యకు కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అభినందన సభ నిర్వహించారు. యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ముఖ్య అతిథిగా డాక్టర్ జాస్తి సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. సీతారామయ్య కేవలం నాయకుడిగానే కాకుండా, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి, సంఘానికి మధ్య సమన్వయకర్తగా, ఒక గొప్ప రూపశిల్పిగా కృషి చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ పెన్షనర్ల శ్రేయస్సు కోసం వారి హక్కుల సాధనకు తన శక్తి మేరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య దంపతులను జిల్లా మరియు వివిధ మండలాల శాఖల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు,జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వి జానయ్య, ఉపాధ్యక్షులు యస్దాని, భ్రమరాంబ, సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి హాజీ నాయక్, బాలేమియా,నీరజ, మణిరాం, శంబయ్య, తిరపమ్మ, పొనగండ్ల చిన వీరారెడ్డి అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.



# చెట్ల ముకుందాపురంలో సంపూర్ణ మద్యపాన నిషేధం

## సర్పంచ్ పొనుగోటి నరేందర్

పెన్ పహాడ్ మండలం మార్చి 23(ప్రజా జ్యోతి):




గ్రామాల్లో మద్యపానం వల్ల కలిగే అనర్థాలను అరికట్టి,ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామస్తులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సోమవారం నాడు గ్రామ సర్పంచ్ పొనుగోటి నరేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా ఏకమై గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేంద్ర మాట్లాడుతూ, మద్యం మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, ముఖ్యంగా యువత ఆరోగ్యం పాడవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిని కాంక్షించి, అందరి సహకారంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. తీర్మానం అనంతరం సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు గ్రామంలోని వీధివీధినా తిరుగుతూ మద్యపాన నిషేధంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. మద్యం విక్రయించినా, సేవించినా భారీ జరిమానాలు విధిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసు చర్యలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండమీది భవాని,వార్డు మెంబర్స్ అనంతుల రామకృష్ణ, గడ్డం నవ్య, వాస సంధ్య, సూరపల్లి సైదులు,ఎరమళ్ళ సన్నీ,గడ్డం శంకర్,వాస కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

## భగత్ సింగ్ 95వ వర్ధంతి లో సిపిఎం మండల సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్

దామరచర్ల,మార్చి 23,( ప్రజాజ్యోతి ):



దామరచర్ల మండలం మంగళ్ దుబ్బతండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం దామరచర్ల మండల కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 బిబి 1931 మార్చి 23న భారత స్వతంత్ర సమరంలో అత్యత్య ప్రభావంతమైన యువ విప్లవకారుడు విప్లవం వర్ధిల్లాలి అనే నినాదంతో యువతలో స్వతంత్ర కాశీక్షను రగిలించాడు అన్నారు. సాండర్స్ హత్య సెంట్రల్ అసెంబ్లీ బాంబు దాడి కేసుల్లో 23 ఏళ్ల వయసులో మార్చి 23 1931 రాజ్ గురు సుఖదేవ్ లతో కలిసి ఉరితాడును ముద్దాడిన అమరవీరుడు అని అన్నారు భగత్ సింగ్ కేవలం విప్లవకారుడు మాత్రమే కాదని గొప్ప రచయిత మేధావి మరియు సోషలిస్టు భావాలు కలవాడు దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని అన్నారు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి వ్యక్తి భగత్ సింగ్ ప్రజల్లో విద్యార్థి యువకుల్లో గుండెల్లో నిలిచిపోయాడ అన్నారు భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి పోరాటాలు చేస్తామనిపిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మంగల్ దుబ్బ తండ గ్రామ సర్పంచ్ మధుమతి మున్నా నాయక్,గిరిజన సంఘం నాయకులు ధీరావత్ సైదా నాయక్, ధీరావతి కిషన్ నాయక్,అజ్మీరా నాగు నాయక్,శీను,సైదా బాలు,వస్రం,కృష్ణ,అశోక్, తరుణ్,నవీన్,అంజి, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల అరెస్టులు: అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో ఉద్రిక్తత

మునగాల వ ార్చి 23 ప్రజా జ్యోతి

మునగాల మండలంలో బీజేపీ నాయకులపై పోలీసులు చేపట్టిన అరెస్టులు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేసి తప్పుడు కేసులు బనాయిస్తున్నదని బీజేపీ నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో, ఈ రోజు ఉదయం మునగాల పోలీసులు ముందస్తు చర్యగా పలువురు బీజేపీ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులను ఖండిస్తూ బీజేపీ మునగాల మండల అధ్యక్షుడు మైలారిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ, “ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న బీజేపీ నాయకులను అడ్డుకోవడమే ఈ అరెస్టుల ఉద్దేశ్యం. అయినప్పటికీ ఇలాంటి అక్రమ చర్యలు ఎన్ని చేసినా మేము వెనక్కి తగ్గం. ప్రజల తరఫున ఉద్యమాలు, ప్రజా పోరాటాలు కొనసాగిస్తాం” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మునగాల మండల ప్రధాన కార్యదర్శులు పనస రమేష్ గౌడ్, రెడ్డిపల్లి సైదులు, మండల ఉపాధ్యక్షులు కపిల్ రెడ్డి, వీరబోయిన వినోద్ యాదవ్, యువ మోర్చా అధ్యక్షుడు తంగేళ్ల రాజేష్, పి.వి. పవన్ కుమార్, ఆర్. శీను, మాజీ అధ్యక్షుడు భద్రం కృష్ణ ప్రసాద్, వేముల వీరబాబు, దాసరి పవన్, రచ్చ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో అత్యాధునిక ‘హై టచ్ కార్ కేర్’ ప్రారంభం

## యువతకు ఆటోమొబైల్ రంగంలో అపరమైన అవకాశాలు



కోదాడ టౌన్, మార్చి23 (ప్రజా జ్యోతి):

మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు కోదాడ పట్టణంలో వాహనదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన హై టచ్ కార్ కేర్ షో రూమ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు సోమవారం ఘనంగా ప్రారంభించారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, స్థానిక కౌన్సిలర్ గుండపనేని పద్మావతి నాగేశ్వరరావు లతో కలిసి రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని పరిశీలించరు.అనంతరం ఆమె మాట్లాడుతూ విదేశీ సెన్సార్ టెక్నాలజీతో కూడిన ఆటోమేటిక్ కార్ వాష్ అండ్ డిటైలింగ్ సేవలు కోదాడలో అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఆటోమొబైల్ రంగంలో వస్తున్న మార్పులను యువత అందిపుచ్చుకోవాలని, ఈ రంగంలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు టి.సుబ్బారావు, పోలంపల్లి సురేష్ గౌడ్ ముఖ్య అతిథులను శాలువా, మెమెంటుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చలమారెడ్డి, పొలంపల్లి వీరబాబు గౌడ్ , చిలుకూరు మాజీ సర్పంచి కడియాల వెంకటేశ్వర్లు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# చిట్యాల లో బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

చిట్యాల మార్చి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కూరెళ్ల శీను, పలువురు నాయకులను చిట్యాల పోలీసులు



ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కూరెళ్ల శ్రీను మాట్లాడుతూ రేవంత్ సర్కార్ మోసపూరితమైన హామీలతో ప్రతి వర్గానికి అన్యాయం చేస్తూ రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నికలలో ఏదో ఒక సాకు తో ప్రజలను మోసం చేస్తున్నారనీ విమర్శించారు. బిజెపి ప్రజల పక్షాన ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తుందని కేసులకు బెదిరింపులకు భయపడేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సుంచు శ్రీను, పాల రవివర్మ, బెల్లి నరేష్, మైల నుకేష్, కన్నెబోయిన మురళి కృష్ణ ఉన్నారు.

# పదవ తరగతి విద్యార్థి విద్యార్థినిలకు భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నార్కట్ పల్లి, మార్చి 23 ( ప్రజా జ్యోతి):పట్టణ కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు శ్రీ డాక్టర్ చెరకొండ వెంకటేష్ సూచన మేరకు, 10వ తరగతి విద్యార్థి విద్యార్థనీలకు భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వేసవి కాలంలో ఆరోగ్య పరిరక్షణకు తోడ్పాటుగా, ఎండాకాలం సందర్భంగా విద్యార్థి విద్యార్థునిలు పరీక్షకు హాజరై తిరిగి దూరప్రాంతాకు వెళ్లాలి.అదేవిదంగా భవిష్యత్తు లో కూడా విద్యార్థులకు కమిషన్ సభ్యులు డా, చారకొండ వెంకటేష్ గారు ఽ భీమ్ ఆర్మీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, రెండవ, వార్డు సభ్యులు పర్రేపాటీ సైదులు, నాల్గవ సభ్యులు ఆమానగంటి ఐలయ్య, వార్డు సభ్యురాలు మంద ఉమాగిరి ప్రసాద్, బకరం జనార్దన్, నడింపల్లి నరేశ్, బోయపల్లి ధనలక్ష్మీ శ్రీనివాస్, బొజ్జ నాగరాజు,కొత్తూరు నవీన్,పందుల రాకేష్, బాకీ చిన్న, ముప్పిడి కుమార్ బోడ,చింటూ మహేష్ యాదవ్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన లేకుండా బీసీలకు న్యాయం అసాధ్యం

## కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలపై తోకల సైదులు ఘాటు విమర్శలు

మునగాల మార్చి 23 ప్రజా జ్యోతి

తెలంగాణలో జరగబోయే జనగణనలో కుల గణనను తప్పనిసరిగా నిర్వహించాలని, లేకపోతే బీసీ వర్గాలపై జరుగుతున్న చారిత్రక అన్యాయం కొనసాగుతూనే ఉంటుందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం -- సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్ తీవ్రంగా హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ, “1931 తర్వాత కుల గణనను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టడం వల్లే బీసీల అసలు జనాభా గణాంకాలు బయటకు రాలేదు. ఇది కేవలం పరిపాలనా లోపం కాదు---బీసీలను రాజకీయంగా, సామాజికంగా అణచివేసే కుట్ర” అని తీవ్ర ఆరోపణలు చేశారు. “దేశంలో భారీ శాతంలో ఉన్న బీసీలకు వారి జనాభా నిష్పత్తికి సరిపడ రిజర్వేషన్లు, నిధులు, అవకాశాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయి. అంచనా గణాంకాల పేరుతో బీసీల హక్కులను దోచుకుంటున్నారు” అని మండిపడ్డారు. ఇంకా ఆయన పేర్కొంటూ, “ఉపకులాల తీవ్ర వెనుకబాటు ప్రభుత్వాలకు తెలిసినా, అధికారిక డేటా లేకపోవడం అనే నెపంతో



చర్యలు తీసుకోవడం లేదు. ఇది పూర్తిగా నిర్లక్ష్యం కాదు---ఇది స్పష్టమైన వివక్ష” అని విమర్శించారు. “కుల గణన లేకుండా సామాజిక న్యాయం అసాధ్యం. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం అన్నీ వారి నిజమైన జనాభా ప్రాతిపదికన కల్పించాల్సిందే. ఇక మౌనం వహించే పరిస్థితి లేదు” అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కుల గణనపై పెరుగుతున్న డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా భారీ ఉద్యమాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. బీసీ సంఘాలు, యువత, విద్యార్థులు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తూ, “ఇది కేవలం గణాంకాల కోసం పోరాటం కాదు---ఇది బీసీల గౌరవం, హక్కుల కోసం సాగుతున్న ఉద్యమం” అని తోకల సైదులు ముదిరాజ్ స్పష్టం చేశారు.

# నియోజకవర్గంలో కానరాని ప్రజా మరుగుదొడ్లు

**-నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కనిపించని సులభ్ కాంప్లెక్స్**

**-మండల కేంద్రాలల్లో సులభ్ కాంప్లెక్స్ లేక గ్రామాల నుంచి పని నిమిత్తం వచ్చే ప్రజలకు ఇబ్బందులు**

**- అత్యవసర పరిస్థితుల్లో అవస్థలు**

**-పట్టించుకోని అధికారులు**

**నిడమనూరు, మార్చి 23(ప్రజాజ్యోతి):**

నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నిడమానూరు, అనుముల, పెద్దవూర,తిరుమలగిరి(సాగర్),గుర్రంపోడు,త్రిపురారం మండల కేంద్రాలతో పాటు హాలియ (మున్సిపాలిటీ), నందికొండ(మున్సిపాలిటీ) కేంద్రాలల్లో ప్రజావసరాలు అందులో అత్యవసరాలు తీర్చే మౌలిక సదుపాయాలైన ప్రజా మరుగుదొడ్లు లేవు. ఇతర గ్రామాల నుంచి ప్రజలు ప్రభుత్వ కార్యాలయానికి, వివిధ పని నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారు. ఇక్కడ ప్రజా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక వారు ఇబ్బందులు పడుతున్నారు. మహిళల బాధలు వర్ణణాతీతం...పురుషులు ఖాళీస్థలాలు, చెట్లపాదల మాటున ఒంటికి వెళ్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ సులభ్ కాంప్లెక్స్ లేకపోవడంతో మహిళలు అత్యవసర పరిస్థితిలో అవస్థలు తప్పడం లేదు. సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని స్థానికులు అధికారులకు వినతిపత్రాలు అందిస్తున్నా పట్టించుకోవడం లేదు.

**-అవసరాలు గుర్తించక..**

మండల కేంద్రంలో రెవెన్యూ, మండల పరిషత్, సొసైటీ, ఎంఈవో కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, పోస్టాఫీస్, ఎస్ బి ఐ బ్యాంకులు తదితర ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వాణిజ్యపరమైన అవసరాల కోసం గ్రామాల ప్రజలు నిత్యం వందల సంఖ్యలో మండలకేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. వివిధ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు తప్పించి బయటవారికి ఎక్కడ మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం లేదు. గ్రామాల నుంచి ఎంపిడివో , తహశీల్దార్ , పోలీసు స్టేషన్,ఎంఈవో, బ్యాంకులకు వచ్చే డ్వాక్రా గ్రూప్ మహిళలు గంటల తరబడి పని కోసం వేచిచూడాల్సిన పరిస్థితి ఆ సమయంలో అత్యవసరాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. మండల కేంద్రానికి వచ్చే ప్రజల కనీస అవసరాలను అధికారులు గుర్తించకపోవడంతో వారికి అవస్థలు తప్పడం లేదు.

**-మహిళలకు తప్పని ఇబ్బందులు**

వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే మహిళలకు ప్రజా మరుగుదొడ్లు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో తమ పని పూర్తయ్యే వరకు ఓపికతో ఉండాల్సిన పరిస్థితి దీంతో మహిళలకు ఆరోగ్య సమస్యలు సైతం తలెత్తే అవకాశం ఉంది. పురుషులు ఖాళీ స్థలాల్లో చెట్ల మాటున మూత్ర విసర్జనతో పలుచోట్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి దుర్గంధం వెద జల్లుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో స్థలాన్ని గుర్తించి సులభ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు

**-సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి:మండలి నాగేందర్ ,రాజన్న గూడెం, నిడమనూరు**

మండల కేంద్రానికి వివిధ పని నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యం కోసం సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి.ప్రతిరోజు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు.అధికారులు మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మిస్తే వారి ఇబ్బందులు తొలుగుతాయి.

**-పట్టించుకోలేదు: మేరెడ్డి వెంకటరమణ,ముప్పారం, నిడమనూరు**

ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులకు ఇదివరకే




వినతిపత్రాలు అందించినా పట్టించుకోలేదు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు అందజేస్తున్నా అధికారుల నిర్లక్ష్యంతో నిర్మాణం చేపట్టడం లేదు. ఒంటికి, రెంటికి మహిళలు, పురుషులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా ప్రజా మరుగుదొడ్లు, ప్రజా మూత్రశాలల నిర్మాణంపై త్వరగా దృష్టిసారించి వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని పలువురు డిమాండ్ చేస్తున్నారు.






# కోదాడ పద్మశాలి నేతలకు ఉగాది పురస్కారాలు

**కోదాడ టౌన్, మార్చి23 (ప్రజా జ్యోతి):**

చేనేత ఐక్యవేదిక ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న కోదాడ పట్టణ పద్మశాలి సంఘం నాయకులకు రాష్ట్ర



స్థాయి గుర్తింపు లభించింది. సోమవారం హైదరాబాద్‌లోని ఎల్.బి.నగర్ కె బి ఆర్ కన్వెన్షన్‌లో పద్మశాలి టెక్స్‌టైల్ ఢ లైఫ్



స్టైల్ ఎక్స్‌పో ఆధ్వర్యంలో  వీరికి ప్రముఖుల చేత 'ఉగాది పురస్కారాలు-2026 అందజేశారు. పురస్కార గ్రహీతల్లో కొంగర నరసింహారావు, మాధవి, సంగిశెట్టి గోపాల్, గొర్రె రాజేష్, రుద్ర నాగలక్ష్మి, గోలి నాగరాజు, వేణు, నక్క రాము, చిట్టిప్రోలు నాగభూషణం, రుద్ర పార్వతి, చిట్టిపోలు లక్ష్మీకాంతం ఉన్నారు. సామాజిక సేవా రంగంలో వీరు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.

# మహిళా సంఘాలకు దివిస్ చేయూత

**- అంకిరెడ్డిగూడెంలో రూ.21.60 లక్షలతో భవనం ప్రారంభం**

చౌటుప్పల్, మార్చి 23 ( ప్రజా జ్యోతి): మహిళా సంఘాల అభివృద్ధికి దివిస్ పరిశ్రమ చేయూతనిస్తోంది. మండలంలోని అంకిరెడ్డిగూడెంలో రూ.21.60 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళ మండలి భవనాన్ని సోమవారం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ దివిస్ జనరల్ మేనేజర్ పి. సుధాకర్  తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ జనరల్ మేనేజర్ పి. సుధాకర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో దివిస్ ముందుంటుందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఈ భవనాన్ని సమావేశాలు, బుక్ బైండింగ్, స్వయం ఉపాధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్,



పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైజనింగ్ అధికారి బి. కినీరు, దివిస్ ప్రతినిధులు బి. గోపి, జె. శివక్కింట్ల, సీనియర్ అధికారి కె. శివప్రగణ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పీవీ టీకాపై అవగాహన

చౌటుప్పల్,మర్చి 23 ( ప్రజా జ్యోతి ) మండల పరిధిలోని పంతంగి గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో సోమవారం జనత ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు.  ఈ సందర్భంగా గ్రామస్థులకు అందుతున్న వైద్య సేవలు, ప్రభుత్వ ఉచిత వ్యాక్సినేషన్ ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు. ?ఈ సమావేశంలో ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, ఏఎన్ఎం ఇందిరా మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్ నివారణకు దోహదపడే హెచ్‌పీవీ  వ్యాక్సిన్ ప్రాధాన్యతను వివరించారు. అర్హులైన వారందరూ ఈ టీకాలను వేయించుకోవాలని వారు కోరారు. ?గ్రామంలో ఆరోగ్య



సేవలు సజావుగా సాగేందుకు సహకరిస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులను ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలి

నాంపల్లి,మార్చి,23(ప్రజా జ్యోతి):భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్థంతి వేడుకలు పురస్కరించుకొని సోమవారం నాంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి నేతాల్ల రాజు మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ఉరికంభం ఎక్కిన మహానుభావుడు భగత్ సింగ్ అన్నారు.ఆయనతో పాటు రాజ్ గురు, సుఖ్ దేవ్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత  మాట్లాడుతూ నేటి యువతీ, యువకులు భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడల్లో పయనించాలని అన్నారు. యువత మత్తును వదిలి ఈ దేశ భవిష్యత్తు నిర్మించే పౌరులుగా ఎదగాలని తెలిపారు.



# ఘనంగా జాతీయ అమరవీరుల దినోత్సవం వేడుకలు



**ఆలేరు మార్చి 23 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మేరా యువ భారత్ సౌజన్యంతో ప్రెస్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో జాతీయ అమరవీరు ల దినోత్సవ వేడుకలను ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి  బారు అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రవికుమార్, శ్రీశైలం , మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, మాజీ గ్రంథాలయం డైరెక్టర్ బాలస్వామి, యువజన నాయకులు పూల శ్రావణ్, తాళ్లపల్లి మహేష్, కృష్ణ, చింటూ, చంద్రకుమార్ ,రాహుల్ ,ప్రవీణ్ ,ఈశ్వర్ ,సాయి ,రఘుపతి ,వికాస్ ,చందు ,భాను ,కుమార్, చందు ,నాయక్ ,రంజిత్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు ప్రధాన కారణం ఆర్.అండ్.బి అధికారులే?

**రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు**

చింతపల్లి మార్చి 23(ప్రజాజ్యోతి)చింతపల్లి మండల పరిధిలోని ప్రధాన రహదారిపై రోడ్డుప్రమాధాలు రోజురోజుకూ పెరిగిపోతున్న ఆర్.బి అధికారుల నిర్లక్ష్యం నిమ్మకునీరెత్తినట్లుగా ఉంది.ప్రజల ప్రాణాలుపోతే తప్ప పట్టించుకోరా?ఇక వివరాల్లోకి వెళ్తే తీర్మలాపురం గ్రామానికి చెందిన జోగు వెంకటేష్ తన అవరాల నిమిత్తం మండల కేంద్రానికి వస్తున్న తరుణంలో నసర్లపల్లి గ్రామ సమీపంలోని  నీళ్లకోసం రహదారిని పగలగొట్టిన ప్రదేశంలో బైక్ అదుపుదప్పి  రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో వెంకటేష్ కి తీవ్ర గాయాలు కాగా చింతపల్లిలో ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స అందించారు.ఈ ప్రమాదానికి ప్రధాన కారణం నసర్లపల్లి గ్రామంలోని మేకల వెంకటయ్య పొలం నుండి ఓం సాయి పారుబైల్ మిల్లుకు నీటి సౌకర్యం కోసం సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిని ధ్వంసం చేసి నీటి పైపులు వేశారు.ధ్వంసం అయిన రోడ్డులో మట్టితో పూడ్చినప్పటికి వాహనాలు రాకపోకలు ఎక్కువ ఉండటంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారితీస్తుంది.ఈ విషయం ఆర్.బి డీఈ భాస్కర్ కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా చింతపల్లి మండలం మాకు రాదని నిర్లక్ష్యపు సమాధానం అచ్చర్యానికి గురిచేసింది.ప్రమాదానికి గురైన జోగు వెంకటేష్  ఓం సాయి పారుబైల్ మిల్లు యజమాని మీది చింతపల్లి పోలీస్టేషన్ లో పిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.



# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు




నాంపల్లి, మార్చి,23(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో "ఆయిల్ పామ్ సాగు" పై ఒక ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన ఆధునిక పద్ధతులు, దిగుబడి పెంపు మార్గాలు, నీటి వినియోగం, ఎరువుల నిర్వహణ వంటి ముఖ్య అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్, ఉద్యాన శాఖ అధికారి ఆర్. విద్యాసాగర్, మండల వ్యవసాయ అధికారి బండారు శివ, వ్యవసాయ విస్తరణ అధికారులు కూడా హాజరై రైతులకు మార్గదర్శనం అందించి,వారు పలు సూచనలు తెలిపారు.ఆయిల్ పామ్ సాగు రైతులకు అధిక ఆదాయం అందించే పంటగా మారుతుందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మరియు సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి

### ప్రభుత్వాలు విఫలం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు



మునుగోడు, మార్చి,23, (ప్రజా జ్యోతి)

నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీన్మార్ వెంకటేశ్వర్లు ఆరోపించారు సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించారు సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంటులో భగత్ సింగ్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చి దేశంలోని నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. దేశ స్వాతంత్ర కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ పార్లమెంటుపై బాంబుల దాడి చేసి ఉరికంబాన్ని ఎక్కిన మహానీయుడు భగత్ సింగ్ అని కొనియాడారు నేటి తరం యువత భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పోరాడాలని కోరారు దేశవ్యాప్తంగా ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు .ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని భారత ప్రధాని యుద్ధం పై మౌనం వీడాలని శాంతి చర్చలతో ఇరు దేశాలను ఒప్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బండారు శంకర్ సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు కట్కూరి లింగస్వామి ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి గోపగోని ఉదయ్ చాక్లీ నాయకులు రాస మల్ల మహేష్ అందుగుల నరేష్ చింతల రమేష్ గజ్జల కిషన్ బద్దుల శశి చివర్ల నాగరాజు శివ ధనుంజయ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో భక్తి జ్వాల... ఘనంగా గోటి తలంబ్రాల కార్యక్రమం

భూదాన్ పోచంపల్లి, మార్చి 23 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన గోటి తలంబ్రాల కార్యక్రమం సోమవారం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ పుండరీక భక్త సేవా సమాజం మహిళా సేవకులు పాల్గొని, భద్రాచలం తరహాలో వడ్ల నుంచి బియ్యం వలిచే సేవలో నిమగ్నమయ్యారు. శ్రీరామ నామస్మరణ చేస్తూ భక్తి పారవశ్యంతో ఈ సేవను నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. స్థానిక కౌన్సిలర్ సురపల్లి రాధికా రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను శాలువాలతో సత్కరించి, అనంతరం అన్నప్రసాదం పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బల్ల దుర్వాసులు, వార్డ్ ఆఫీసర్ చిలువేరు గీత, ఉపాధ్యక్షుడు సకినాల నాగయ్య, ప్రధాన కార్యదర్శి జోగు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి వనం ఉభయాకర్, కోశాధికారి అంబటి భానుచందర్, ధర్మకర్తలు కొంక వీరేశం, విడం చక్రపాణి, బైరు లక్ష్మయ్య, సామల కైలాసం, గర్దాసు ఉప్పలయ్య, ఏరవ విగ్నేష్, చిట్టిమల్ల లక్ష్మీనారాయణ, గంజి చంద్రకళ, ఆడెపు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆశ వర్కర్లకు పిక్సిడ్ వేతనం రూ 18.000 ఇవ్వాలని డిమాండ్.



చిలుకూరు మార్చి 23:( ప్రజా జ్యోతి )

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ. 18.000 పిక్స్ డ్ వేతనం ఇవ్వాలని. మండల కేంద్రంలోని ప్రాథమిక హాస్పటల్ చిలుకూరు మెడికల్ ఆఫీసర్ కి సోమవారం ఆశ వర్కర్లు వినతిపత్రం అందించారు. పలువురు మాట్లాడుతూ, మాకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని మరియు లైఫ్ ఇన్సూరెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, పై అధికారుల దృష్టికి మా సమస్యలను తెలియపరచాలని కోరారు, ఈ కార్యక్రమంలో, నాగమణి, పి పద్మ, ఏ లక్ష్మి, సుభద్ర, గండు సైదమ్మ, రమ్య, ఉపేంద్ర, సుశీల అచ్చమ్మ పాల్గొన్నారు,

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



చిలుకూరు మార్చి 23:( ప్రజా జ్యోతి )

సైబర్ నేరాలపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని. సైబర్ నేరాలు షీటీం లపై చిలుకూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం కేజీబీవీ లో విద్యార్థినులకు అవగాహన కల్పించారు, మహిళలు విద్యార్థుల రక్షణ కోసం షీ టీం ఏర్పాటు చేశామని ఏదైనా ఆపదలో ఉంటే 100 నెంబర్కు డయల్ చేయాలని సూచించారు, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు, మోసాలకు గురైతే 19 30 నెంబర్ కు డయల్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో, పోలీస్ సిబ్బంది, కేజీబీవీ ఇంచార్జి బి లక్ష్మమ్మ, పిడి సుజాత, పి టి గీత , టీచర్ భవాని విద్యార్థులు పాల్గొన్నారు,

# సహకార సంఘాల ద్వారా ఎరువుల సరఫరా చేయాలి



చిలుకూరు మార్చి 23:( ప్రజా జ్యోతి )

మండలంలోని నారాయణపురం గ్రామంలో సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు,సహకార సంఘం ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు అందిస్తున్నట్లు సొసైటీ పర్సన్ ఇన్చార్జి చంద్రకళ తెలిపారు, ఆమె మాట్లాడుతూ, రైతులు తీసుకున్న స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు, అనంతరం సీఈవో పూర్ణయ్య వార్షిక నివేదికను చదివి వినిపించారు, ఈ కార్యక్రమంలో, సర్పంచ్ మండవ జయమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు,

# చదువు--ఆటల సమతుల్యతే "పిల్లల విజయ రహస్యం"

భూదాన్ పోచంపల్లి, మార్చి 23 (ప్రజాజ్యోతి)

నేటి పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అత్యంత శ్రద్ధ చూపుతున్నారు. మంచి చదువు, ఉన్నత స్థాయి ఉద్యోగం, మంచి జీవితం అనే లక్ష్యాలతో పిల్లలను చిన్నప్పటి నుంచే చదువులో నిమగ్నం చేస్తున్నారు. అయితే ఈ క్రమంలో పిల్లల జీవితంలో అత్యంత ముఖ్యమైన భాగమైన ఆటలను చాలా వరకు పక్కన పెడుతున్నారు. కానీ నిజానికి చదువుతో పాటు ఆటలు కూడా పిల్లల సంపూర్ణ వికాసానికి అవసరమైన రెండు రెక్కల వంటివి. పిల్లల మానసిక, శారీరక, సామాజిక వికాసంలో ఆటలు కీలక పాత్ర పోషిస్తాయి. ఆటల ద్వారా పిల్లలు కొత్త విషయాలు నేర్చుకుంటారు, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటారు. సహచరులతో కలిసి ఆడటం వల్ల జట్టు భావన, సహకారం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఇవి భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడే లక్షణాలు. శారీరక దృఢత్వానికి కూడా ఆటలు ఎంతో అవసరం. బయట ఆడటం ద్వారా పిల్లలు శరీరాన్ని కదిలిస్తూ ఆరోగ్యంగా ఉంటారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్లు, టీవీలు, కంప్యూటర్ల వాడకం పెరగడం వల్ల పిల్లలు కూర్చునే జీవన విధానానికి అలవాటు పడుతున్నారు. దీని వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ఈ సమస్యలను తగ్గించాలంటే రోజువారీ జీవితంలో ఆటలకు సమయం కేటాయించడం చాలా ముఖ్యం.

అలాగే ఆటలు పిల్లల మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. చదువు వల్ల వచ్చే ఒత్తిడిని ఆటల ద్వారా తగ్గించుకోవచ్చు. ఆటల సమయంలో పిల్లలు ఆనందంగా గడుపుతూ, తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరచగలుగుతారు. ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో సహాయపడుతుంది. అయితే నేటి తల్లిదండ్రులు మార్కులు, ర్యాంకులు, పోటీ పరీక్షల మీదే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. పిల్లలకు ఆటల కోసం సమయం ఇవ్వకుండా కోచింగ్‌లు, ట్యూషన్‌లతో నింపేస్తున్నారు. ఇది పిల్లలపై మానసిక ఒత్తిడిని పెంచడమే కాకుండా, వారి సహజ వికాసాన్ని కూడా అడ్డుకుంటుంది. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల ఆసక్తులను గుర్తించి, చదువుతో పాటు ఆటలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యమైన పాత్ర పోషించాలి. పాఠ్యాంశాలతో పాటు



క్రీడలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లలలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా, జీవన పాఠాలను నేర్పే సాధనమని గుర్తించాలి. మొత్తం మీద చూస్తే, చదువు ఒక్కటే పిల్లల భవిష్యత్తును నిర్మించదు. ఆటలతో కలిసినప్పుడే అది సంపూర్ణ రూపం దాల్చుతుంది. కాబట్టి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పిల్లల రోజువారీ జీవితంలో చదువు--ఆటల మధ్య సమతుల్యతను కల్పించాలి. అప్పుడు మాత్రమే పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా, సమగ్రంగా ఎదుగుతారు.

# ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు





### ప్రజావా ణి ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ మార్చి 23(ప్రజాజ్యోతి):ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, ఫిర్యాదులను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. కానీ కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా పనులను పూర్తి చేయడం లేదని పేర్కొన్నారు.పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు.15వ ఫైనాన్స్ కింద వచ్చిన నిధులతో అంగన్వాడీ కేంద్రాలలో బ్యాలెన్స్ పనులను పూర్తి చేయాలని, పీహెచ్సీలను ఆధునీకరణ చేయాలని ఆదేశించారు.గ్రంధాలయాల కోసం ఈ నిధులని వినియోగించాలన్నారు.భూ సమస్యలకు సంబందించి 49 దరఖాస్తులు, డిపిఓకు 5, డిఆర్డిఏకు 3, డిఎంహెచ్వోకు 3, మిగిలిన 9 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 69 దరఖాస్తులు వచ్చాయని అన్నారు.వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, సీఈఓ జడ్పీ శిరీష,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డీఎఫ్ఓ సతీష్, సంక్షేమ అధికారులు నర్సింహారావు, నరసింహ, శంకర్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23(ప్రజాజ్యోతి):యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని ఎటువంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో యాసంగి 2025--26 ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని సంబంధిత అధికారులకు కీలక దిశానిర్దేశాలు చేశారు.ఈ సమావేశంలో రైస్ మిల్లర్లు, రవాణా, కాంట్రాక్టర్లు, పోలీస్ శాఖ అధికారులు, ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా నిర్ణయించబడిందని తెలిపారు.ఇందుకోసం ఐకేపీ , పీఏసీఎస్, మెప్మా, ఎఫ్పీఓ ఆధ్వర్యంలో మొత్తం 330 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఈ నెలాఖరు నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి, వరి కోతలు ప్రారంభమయ్యే ప్రాంతాలకు అనుగుణంగా వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని ఆదేశించారు.రైతులకు సులభంగా చేరుకునే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి గరిష్ట సౌలభ్యం కల్పించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు.

కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విశ్రాంతి ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు.ప్రతి కేంద్రంలో మద్దతు ధరలు, కంట్రోల్ రూమ్ నెంబర్లు, సెంటర్ ఇన్‌చార్జ్‌ల వివరాలు, రైతులకు అవసరమైన సూచనలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రైతులకు టోకెన్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తరలింపు జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు.అకాల వర్షాల పరిస్థితులపై వాతావరణ శాఖ నుంచి నిరంతర సమాచారం



అందించబడు తుందని, దానికి అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు అప్రమత్తంగా వ్యవహరించి, ధాన్యం నాణ్యతను కాపాడుతూ, ఆలస్యం లేకుండా సకాలంలో మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకుని కొనుగోలు ప్రక్రియలో సహకరించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, రైతుల బ్యాంక్ ఖాతాల్లో 48 గంటల్లో చెల్లింపులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణా, కాంట్రాక్టర్లు తమ ఒప్పందాల ప్రకారం వాహనాలను సమయానికి అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు ఈ ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతరామారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ రాము, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శిరీష, డిసిఓ ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, రవాణా శాఖ అధికారి, లీగల్ మెట్రాలజీ అధికారి, ఏసీపీలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రకాల డిజైన్ లతో కార్బన్ లక్స్ జ్యువెలరీ ఎగ్జిబిషన్

## నేడు కూడా కొనసాగనున్న జ్యువెలరీ ఎగ్జిబిషన్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23(ప్రజాజ్యోతి):సొంత తయారీతో వినియోగదారుల అభిరుచి మేరకు అందమైన డిజైన్లలో జ్యువెలరీ తయారు చేసి అందుబాటు ధరలలో అందించడమే కార్బన్ లాక్స్ జ్యువెలరీ సిద్ధాంతమని బిజినెస్ కో ఆర్డినేటర్ ముస్త్యాల కిషన్,జనరల్ మేనేజర్ మిహెర్ షా,స్టోర్ మేనేజర్



శ్రీనివాస్ అన్నారు.జిల్లా కేంద్రంలోని బాలాజీ గ్రాండ్ హోటల్ లో ఆదివారం ప్రారంభమైన కార్బన్ లాక్స్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ నేడు కూడా కొనసాగనుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందమైన డైమండ్,గోల్డ్,సిల్వర్ జువెలరీతో పాటు దేవుళ్ళ విగ్రహాలు,కిరీటాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సుమారు 5వేల రకాల డిజైన్లతో అన్ని రకాల బంగారు ఆభరణాలను ఎగ్జిబిషన్ లో ఉంచామన్నారు.వినియోగదారుల అభిరుచి మేరకు వారు మెచ్చిన డిజైన్లలో ఆభరణాలు తయారు చేసి అందించనున్నట్లు తెలిపారు.సొంత తయారీ కావడంతో పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలను నిర్ణయించి అందిస్తున్నట్లు తెలిపారు.సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజల కోసం నేడు కూడా జ్యువెలరీ ఎగ్జిబిషన్ కొనసాగనుందని అన్నారు.తమ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను సందర్శించి ఆదరించాలని కోరారు.

# భగత్ సింగ్ ఆశయాలు సాధిద్దాం

సంస్థాన్ నారాయణపురం, మార్చి 23, (ప్రజాజ్యోతి) : స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం సర్దార్ భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమం నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ అలుపెరుగని పోరాటం చేశాడన్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ సైన్యంపై పోరాడిన ఘనత భగత్ సింగ్ కి దక్కింది అన్నారు. దేశభక్తితో కూడిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపి ఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, నేతాజీ యువజన సమాఖ్య సభ్యులు రుద్ర రాములు, దేశిడి నరేందర్ రెడ్డి, పబ్బు మాధవులు, కట్ల పద్మాచారి, పందుల యాదగిరి, వీరమల్ల కేశవులు, మోగదాల సత్తయ్య, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆసిఫ్ నెహర్ కాలువ టైం ప్రకారం విడుదల చేయాలి

## ఎండాకాలంలో మూడు నెలలు పూర్తిగా నిలుపుదల చేయాలి.

రామన్నపేట మార్చి 23 ప్రజా జ్యోతి

కక్కిరేణి , రంగమ్మ గూడెం గ్రామ రైతులందరూ కలిసి ఈరోజు చిట్యాల లో ఉన్న ఇరిగేషన్ డిఈ సునీత మేడం ని కలవడానికి వెళితే వారు నల్లగొండలో మీటింగ్ లో ఉన్నానని తెలపడంతో ఫోన్ లో మరో అధికారి ఈఈ జాన్ నాయక్ గారితో మాట్లాడిన రైతులకు మేము వెంటనే కక్కిరేణి, రంగమ్మ గూడెం గ్రామ ప్రాంతాన్ని సందర్శించి తుది నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడంతో అనంతరం అందులో ఉన్న హెల్పర్ ను కలిసి ఆసిఫ్ నహర్ కాలువ కాల పరిమితి (టైం టేబుల్ ) ప్రకటించాలని అలాగే మూడు నెలలు పాటు పూర్తిగా నిలిపి వేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. కాల్వ కింద ఉన్న రైతు పొలాలు పంట పెట్టాలేక , కాలువ లో గుర్రం డెక్క అలం ఉండడంతో పశువులు గేదెలు అందులోకి వెళ్లి ఊపిరాడక చనిపోయిన పరిస్థితి



అనేకం సందర్భాలున్నాయి , పొలాల్లో జమ్మి మొలసి ఏమి చేసుకోలేని స్థితిలో చిన్నాభిన్నం రైతులు ఉండడంతో ఆధారం ఉన్న ఏ పంట వేసుకోలేని పరిస్థితి నెలకొందని... గత నాలుగు సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాథుడు లేరని రైతులు ఆవేదన వ్యక్తం.. కాల్వ బందు చేయకపోవడం తో పొలాలు ఆరక ఎలగాడి దున్నలేక , పొలాలు జాలు పట్టి ట్రాక్టర్లు దిగబడి పనికిరాకుండా పోతుందనీ ఇలాగే కొనసాగితే మూసి కాల్వ కి అనుసంధానంగా అనేక గ్రామల రైతులంతా కలిసి పెద్ద ఎత్తున మరో సారి ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు... ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పిట్టా రాంరెడ్డి , గుణగంటి సురేందర్రావు , కిషన్ రావు కన్నెబోయిన జగన్ , లింగస్వామి , సైదులు బేక్కంటి మహేందర్ , వేముల సైదులు, నడిగోటి శ్రీను సత్యనారాయణ , నరసింహ , సత్తయ్య ,రాజు , అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్

రామన్నపేట, మార్చి 23 ప్రజా జ్యోతి

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా మండల బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి పేర్కొన్నారు. 6 గ్యారంటీలు అమలు చేసేంతవరకు పోరాటం ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఆరోగ్యారంటీలలో భాగంగా మహిళలకు 2500 రైతులకు రైతుబంధు ఎకరాకు 15000 చేస్తామని చేయకపోవడం వృద్ధులకు పెన్షన్ 4000 రూపాయలు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని మహిళలకు స్కూటీలు



పంపిణీ చేస్తామని హామీలు అమలు చేయకపోవడంతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. బిజెపి పార్టీ ప్రజల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతుందని తెలిపారు. అరెస్టు అయిన వారిలో మాజీ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, రాజన్న గారి రమేష్, సూరి,మల్లేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో వంట గ్యాస్ కు ఎలాంటి కొరత లేదు

## ప్రజలు ఆందోళన చెందవద్దు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో వంట గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు సివిల్ సప్లై అధికారులు, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులతో జిల్లాలో గ్యాస్ వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరాకు ఎటువంటి కొరత లేదని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికాకుండా, అవసరాన్ని బట్టి సమయానికి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.జిల్లాలో గ్యాస్ వినియోగదారులు ఒక బుకింగ్ నుంచి మరొక బుకింగ్ వరకు కనీసం 45 రోజుల వ్యవధి ఉండేలా చూసుకోవాలని సూచించారు. తరచుగా అవసరం లేకుండా బుకింగ్‌లు చేయడం వల్ల సరఫరా వ్యవస్థపై అనవసర ఒత్తిడి ఏర్పడుతుందని తెలిపారు.గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత, సంబంధిత ఏజెన్సీలు వినియోగదారుల ఇళ్ల వద్దకే సిలిండర్‌ను సరఫరా చేస్తాయని తెలిపారు.ఎవ్వరూ గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు స్వయంగా వెళ్లి వేచి ఉండవద్దని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం వినియోగదారుల తేదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్‌ను తప్పనిసరిగా ఇంటి వద్దకే అందజేస్తామని హామీ ఇచ్చారు.గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నందున ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో గ్యాస్ సరఫరా సక్రమంగా కొనసాగుతుందన్నారు.ప్రజలు అపోహలు, వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, మేనేజర్ రాంబాబు, డిఎస్ఓ శ్రీధర్ రెడ్డి, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్టాండ్ లో 40 తులాల వెండి చోరీ

మిర్యాలగూడ, మార్చి 23, ( ప్రజాజ్యోతి): మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్లో బ్యాగ్ లో నుంచి 40 తులాల వెండి చోరీ జరిగింది. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలం గుర్రంపోడు తండాకి చెందిన రామావత్ విజయ కుమారి ఇంటికి వెళ్లి వస్తుండగా మిర్యాలగూడ బస్టాండ్ నందు తేజావత్ నాగ కి చెందిన సుమారు మూడు లక్షల విలువైన వెండిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ రమేష్ తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

చివ్వెంల మార్చి 23 (ప్రజాజ్యోతి):మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చివ్వెంల మండలం జయరాంగుడి తండా సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్ అన్నారు.జయరాం గుడి తండాకు చెందిన గుగులోతు కావ్య ఇటీవల గ్రామీణ వికాస్ బ్యాంక్ లో జూనియర్ అసోసియేట్ ఆఫీసర్



ఉద్యోగం సాధించారు.సోమవారం కావ్యను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడారు.మహిళలు చదువు, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవుల నాయక్, సూక్య నాయక్, సైదా నాయక్, శ్రీకాంత్ నాయక్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు భాగస్వాములు కావాలి...!

**- ఎంపీడీవో శేషగిరి శర్మ**

మిర్యాలగూడ, మార్చి 23,( ప్రజాజ్యోతి ):- గ్రామపంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యులపాత్ర కీలకంగా భాగస్వాములు కావాలని మిర్యాలగూడ ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని 46గ్రామపంచాయతీల 398 మంది వార్డు సభ్యులకు మండల పరిషత్ మీటింగ్ హాలు, రైతు వేదికలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పంచాయతీ స్థాయిలో 4 స్థాయి సంఘాలను ఎన్నుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకుని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేపట్టాలని కోరారు. పరస్పర సహకారం, సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన కోరారు. వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్స్ జితేందర్, సతీష్, సురేష్ లు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిఓ మాతంగి రమేష్, సూపరింటెండెంట్ పి.కరుణాకర్ రావు పాల్గొన్నారు.




# కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు మరువలేనివి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజాజ్యోతి):ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ట మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో విగ్రహ వ్యవస్థాపక దినోత్సవను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోల సతీష్ కుమార్,పద్మశాలి ట్రస్ట్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం, మున్సిపల్ కౌన్సిలర్ గండూరి రమేష్ , ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ముశం హరి ప్రసాద్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు మరువలేనివని అన్నారు.1969లో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిన మహనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమ వరకు ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం పురుడుపోసుకుందని అన్నారు. నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమ నాయకులలో బాపూజీ మొదటి వ్యక్తి అని తెలిపారు. దేశంలోనే సహకార సంఘాలు రూపకల్పన చేసింది బాపూజీ అని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు, చేనేత సహకార సంఘాల కోసం ఆయన కృషి మరువలేనిదని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టించడం చాలా గొప్ప విషయమని అన్నారు.అందరి సహకారంతో విగ్రహాన్ని ప్రతిష్టించుకోగలిగామని అన్నారు. కొండా లక్ష్మణ్ బాబూజీ



జయంతి, వర్ధంతి కార్యక్రమాలతో పాటు వ్యవస్థాపక దినోత్సవం జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కోశాధికారి బాల్ని మల్లయ్య, కోట వీరయ్య, వరకాల శ్రీనివాస్, కేతం రమేష్ ,మిట్టకోల రామన్న ,దేవరశెట్టి ప్రభాకర్, తాటి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ మోరీలు హామీలకే పరిమితం ఫలితం శూన్యం

## డ్రైనేజీ సరిగా లేకపోవడంతో నిలువ ఉన్న మురికి నీరు

మునుగోడు, మార్చి, 23,(ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రంలోని బట్టల కాలువ గ్రామంలో మురికి నీరు సమస్యతో గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతూ సాయంకాలం అయితే చాలు దోమలతో విపరీతమైన భయాందోళనకు గురవుతున్న గ్రామ ప్రజలు నిరంతరం ఎడతెరిపు లేకుండా వృధాగా వెళుతున్న గ్రామ ట్యాంక్ వాటర్ గ్రామానికి ఉపయోగపరంగా తాగునిరుక్కోనమని వాటర్ ట్యాంక్ సదుపాయం ఉన్నచో దాన్ని అదునుగా చూసుకొని కొంతమంది 24 గంటలు తమ పొలాల్లోకి పంపించుకోవడంతో నీటి వృధాగా పోవడంతో కాక నిలువ



ఉండి మోరి డ్రైనేజ్ సమస్యలకు గురవుతున్న గ్రామప్రజలు దీన్ని చూసి చూడనట్టుగా వెళ్తున్న గ్రామపంచాయతీ అధికారులు మరియు సిబ్బంది కి గ్రామ ప్రజలు తమ గోడును పరిష్కారం చెయ్యాలని చెప్పిన కానీ పట్టించుకోకపోవడంతో గ్రామంలో ఉన్న మురికి నీరు ఎక్కడికి అక్కడే నిలవడంతో నూతనంగా ఎన్నికైన వార్డ్ నెంబర్ సహాయ సహకారాలతో జెసిపి తీసుకోవచ్చు డైరెక్టుగా ఓపెన్ మోరి చేయడం జరిగింది డ్రైనేజీ ఓపెన్ గా ఉండడంతో గ్రామంలో ఉన్న చిన్న పిల్లలు కాలువలో పడి ఎక్కడ ప్రమాదానికి గురవుతారు అన్న భయంతో డ్రైనేజీలు వెంటనే పరిష్కారం చేయాలని అండర్ గ్రౌండ్ మోరీలు వేయించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# బిజెపి నాయకులు ముందస్తు అరెస్టు

**చిలుకూరు మార్చి 23 :( ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న బిజెపి కార్యకర్తలను చిలుకూరు పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది అరెస్ట్ అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి కొండ శీను, ముక్క ఎల్లయ్య, మహేష్, వీరబాబు, సతీష్, లను అరెస్టు చేయడం జరిగింది, ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, ఎన్ని అరెస్టులు చేసిన కేసులు పెట్టిన వెనకడుగు వెయ్యబోమని ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు,



# బడ్జెట్ లో గిరిజనులకు అన్యాయం

**మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లు నాయక్**

గరిడేపల్లి,మార్చి 23(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ గిరిజనుల పట్ల అన్యాయం జరిగేలా ఉందని హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లు నాయక్ తీవ్రంగా విమర్శించారు.గిరిజన సబ్ ప్లాన్ నిధులను సరైన విధంగా వినియోగించకుండా ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు,విద్య,ఆరోగ్యం,ఉపాధి అవకాశాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని,ఇలాంటి పరిస్థితుల్లో బడ్జెట్లో తగిన కేటాయింపులు చేయకపోవడం బాధాకరమని తెలిపారు.ప్రభుత్వం గిరిజనులను కేవలం ఓటు బ్యాంక్గా చూస్తోందని ఆరోపిస్తూ,వారి సంక్షేమ పథకాలు కాగితాలపైనే పరిమితమవుతున్నాయని విమర్శించారు.వెంటనే ప్రభుత్వం స్పందించి గిరిజన సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా గిరిజనుల అభివృద్ధికే వినియోగించాలని డిమాండ్ చేశారు.లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామ ని హెచ్చరించారు.



# అక్రమ పౌతి చేసిన నాయబ్ తహశీల్దార్ సస్పెండ్

## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజాజ్యోతి):కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా అక్రమంగా పౌతి (సక్సెషన్) చేసిన మేళ్లచెర్వు నాయబ్ తహశీల్దార్ శ్రీధర్ నాయక్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రోడ్డు ప్రమాదం లో బాలుడు మృతి, తండ్రి కి గాయాలు

**మిర్యాలగూడ, మార్చి 23,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ పట్టణ శివారులోని ఈదులు కూడా చౌరస్తా సమీపంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ కిందపడి అజ్మీర చరణ్ (11) మృతి చెందగా, తండ్రి శ్రీను గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. బాధ్యత కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు దామరచర్ల మండల కేంద్రానికి చెందిన అజ్మీర శీను తన కుమారులను మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ లో చదివిస్తున్నాడు. సెలవులు ముగియడంతో ఇరువురు కుమారులను పాఠశాలలో విడిచి పెట్టేందుకు రాగా, పెద్ద కుమారుడు స్కూల్లో ఉండగా, చిన్న కుమారుడు చరణ్ ఇంటికి వస్తానని మారం చేయడంతో, తన బైక్పై దామరచర్లకు తీసుకొని వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. బైక్ స్కిడ్ అయి పడిపోవటంతో వెనుక నుండి అటుగా వస్తున్న ట్రాక్టర్ బాలుడు పై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో తండ్రి శ్రీనుకు స్వల్ప గాయాలయ్యాయి.

# తెలంగాణ ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత

హాలియా,మార్చి23(ప్రజా జ్యోతి)

తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో హాలియా కి చెందిన ఉద్యమకారులపై నమోదైన కేసులను ఎత్తివేస్తూ నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు జారీ చేశారు.ఈ నిర్ణయంతో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకటరెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి,వర్ర రామకృష్ణారెడ్డి,కోనేటి శ్రీను, గోపిశెట్టి నరసింహ,ఎడారి రాములు,షేక్ వహీ స్సేన్, నాగార్జున మధుసూదనాచారి,సయ్యద్ జావిద్ లకు ఊరట లభించింది. ఉద్యమ సమయంలో తమపై నమోదైన కేసులను రద్దు చేయాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కి తెలంగాణ ప్రభుత్వానికి



విజ్ఞప్తి చేయగా ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యమకారులకు ఊరట నిచ్చింది ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేసులు ఎత్తివేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అలరించిన ఆధ్యాత్మిక క్విజ్ పోటీలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజాజ్యోతి)**



:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరం 74వ వార్షికోత్సవం,సీతారామ కళ్యాణ సహిత వసంత నవరత్రోత్సవాలలో భాగంగా సోమవారం పాఠశాల విద్యార్థులకు రామాయణంపై ఆధ్యాత్మిక క్విజ్ పోటీలను నిర్వహించారు.వేదాంత భజన మందిరం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వరరావు,నకరికంటి రాజశేఖర్ నిర్వహణలో విద్యార్థులను 10 గ్రూపులుగా విభజించి రామాయణంపై ప్రశ్నలు అడిగి విద్యార్థులలో ఆసక్తిని కలిగించారు.
నాగవెల్లి ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రథమ బహుమతి ఎస్ఎల్ఎస్ పాఠశాల విద్యార్థులు, ద్వితీయ తృతీయ బహుమతులను విద్యా భారతి, కెఎస్ రెడ్డి హైస్కూల్, ప్రత్యేక బహుమతిని మారుతి విద్యానికేతన్ విద్యార్థులు గెలుపొందారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సోమ అశోక్, ఉత్తమ ఉపాధ్యాయులు గుండా రమేష్, ఆలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బహుమతి ప్రదాత శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, సోమా సుమన్ షీలా శంకర్, అంతటి దినేష్, బిక్కుమల్ల కృష్ణ, ప్రేమలత, హైమావతి ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎంఏ కె. ముఖీద్ ఎన్నిక

**హాలియా,మార్చి23(ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎంఏ కె.ముఖీద్ వరుసగా రెండవసారి ఎన్నికయ్యారు.2017 లో తొలిసారి సభ్యుడిగా పనిచేసిన ఆయన ఇటీవల జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మరల విజయం సాధించారు.గత 35 ఏళ్లుగా హైకోర్టు లో న్యాయవాదిగా సేవలు చేస్తున్న ముఖీద్ ఎన్నిక పట్ల అనుముల మండలం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆయన రెండవసారి గెలవడంతో తమ ప్రాంతానికి మరింత గర్వకారణమని స్థానికులు పేర్కొన్నారు.

# ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టి వ్యక్తి మృతి

**గరిడేపల్లి,మార్చి 23(ప్రజా జ్యోతి):**

ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గారకుంట తండా గ్రామంలో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం గారకుంట తండా గ్రామానికి చెందిన గుగులోతు నాగేశ్వర్ రావు (35) ఓ పని నిమిత్తమై గరిడేపల్లి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో స్వగ్రామానికి సమీపంలోకి వచ్చేసరికి రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రాక్టర్ ను తన ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టగా తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు 108 లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా



మృతి చెందాడు. కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమారులు కలరు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు .. కలెక్టర్. అంకిత్,

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవమునకు వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు ఇరవై ఆరో వ తేదీన ఉదయం తొమ్మిది గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి తమ వీధులకు నియమించిన సిబ్బందిని వారికి అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహించేలా చూసుకోవాలని,నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలంలోనిశ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవము జరుగు మిథిలా స్టేడియంలో వివిధ సెక్టార్ల విధులు కేటాయించబడిన లైజన్ ఆఫీసర్లు, సెక్టోరియల్ ఆఫీసర్లు వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్లలోడ్యూటీలుకేటాయించబడిన అధికారులు 26వ తేదీ ఉదయం 9 గంటల వరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి మీకు కేటాయించబడిన సెక్టార్లను పరిశీలించుకొని మీయొక్క సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా భక్తులు మరియు వీఐపీలు,వీవీఐపీలకు బసచేసే గెస్ట్ హౌస్ లకు నియమించబడ్డ సెక్టరల్ ఆఫీసర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సక్రమంగా ఉన్నది లేనిది ముందుగానే చూసుకొవాలని, కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే ప్రముఖులతో పాటు భక్తులు కూర్చునే విధంగా చూడాలని,వృద్ధులు,చిన్నపిల్లలు, మహిళలు,సీనియర్ సిటిజన్లను, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య శిబిరానికి తరలించి వైద్య చికిత్సలు చేయించాలని అన్నారు.వీఐపీలు వివిఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఏమైనా గొడవలకు దిగితే పోలీస్ సహకారం తీసుకొని గొడవలు కాకుండా చూడాలని, దేవుని దగ్గర అందరం సమానమే అని వారికి నచ్చ చెప్పాలని అన్నారు.ఏమైనా సమస్య ఉంటే వెంటనే వాకిటాకిల ద్వారా కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని అన్నారు.ముఖ్యంగా ఇరవై ఏడో వ తేదీన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,28 వ తారీకు పట్టాభిషేకం కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు అందజేయడానికి వస్తున్నందున, కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని ఈ కార్యక్రమంలో మృనాల్ శ్రేష్ఠ,శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ,ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్,డి ఆర్ డి ఓ విద్యాచందన,వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.